క్లుప్తంగా

నేడు వేదలో స్వర్ణ ప్రాశన

జనగామ: పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఏకశిల బీఈడీ కళాశాల ఎదురుగా ఉన్న వేద ఆయుర్వేదిక్ పంచకర్మ–వెల్‌నెస్ హాస్పిటల్‌లో నేడు(మంగళవారం) పుష్యమి నక్షత్రం పురస్కరించుకుని 0 నుంచి 16 ఏళ్లలోపు పిల్లలకు స్వర్ణ ప్రాశన వేయనున్నట్లు డాక్టర్ అంజిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 7గంటల నుంచి 8 వరకు గంట పాటు వేస్తామన్నారు. స్వర్ణప్రాశన పిల్లల్లో మేధాశక్తి, ఎముకల పటిష్టత, జీర్ణశక్తికి ఉపయోగ పడుతుందన్నారు.

సన్మానం



దేవరుప్పుల: ఉగాది కవి సమ్మేళనంలో అఖిల భారత పద్మశాలీల సాధికారత అనే అంశంపై మండల కేంద్రానికి చెందిన సామాజిక కవి, రచయిత అంకాల సోమయ్య కవితాగానానికి ప్రశంసలు అందాయి. ఆదివారం రాత్రి హైదరాబాద్ నారాయణగూడ పద్మశాలి భవనంలో జరిగిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కందగట్ల స్వామి, పద్మశాలి సంఘం సాహిత్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చిక్కా రామదాసు గారి చేతుల మీదుగా సోమయ్యకు జ్ఞాపికను ఇచ్చి అభినందించారు.

నివాళి



దేవరుప్పుల: మండల కేంద్రంతోపాటు కామారెడ్డిగూడెంలో దూలం రామక్క, నీరటి సోమయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చింత కొండయ్య మృతి చెందారు. కాగా సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గ్రామానికి చేరుకొని మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ జాకీర్, మండల నాయకులు రెడ్డిరాజుల రమేష్, షబ్బీర్, తోటకూరి రమేష్, ఓడపెల్లి పుల్లయ్య, నారెడ్డి నర్సిరెడ్డి. ఉప్పుల ప్రకాష్ చింత పిచ్చయ్య, నిఖిల్, రాసాల మల్లయ్య, సోమన్న, శేఖర్, నరేష్, సంతోష్, అశోక్, శ్రీకాంత్ ఉన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మాధారంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బూరుగు భిక్షపతిగౌడ్ రోజువారిగా సాయంత్రం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలైన భిక్షపతిని స్థానికులు గుర్తించి వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

గుండెపోటుతో కారోబార్ మృతి

పాలకుర్తి: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన కారోబార్ పోగు అయోధ్య రాములు (56) గుండె పోటుతో మృతి చెందాడు. సోమవారం పాలకుర్తిలో విధులకు వచ్చిన రాములు గుండె నొప్పి రావడంతో ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారులు, కుమార్తెలు ఉన్నారు. రాములు కుటుంబాన్ని ఆదుకోవాలని విద్యావంతు వేదిక రాష్ట్ర నాయకుడు కోడం కుమారస్వామి, మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, జిలుకర వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుదాఘాతంతో పశువులు మృతి



బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో 8 మేకలు, ఒక దూడ మృతిచెందిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయిని కనుకయ్య తన వ్యవసాయ బావి వద్ద రేకుల షెడ్డులో రోజుమాదిరిగా పశువులను తోలాడు. షెడ్డులో కరెంట్ కోసం వేసిన సర్వీస్ వైరు ప్రమాదవశాత్తు తెగి పడింది. దాంతో విద్యుదాఘాతానికి గురై మేకలు, దూడ అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

రాములోరి కల్యాణానికి ముస్తాబు



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న భద్రయ్య



బచ్చన్నపేటలో కల్యాణానికి ఏర్పాటు చేసిన పందిరి

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామంలో పురాతన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాన్ని శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థాన చైర్మన్, కమిటీ ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. దేవాలయానికి సున్నం, రంగులు వేయడంతో పాటు భక్తుల సౌకర్యం కోసం చలువపందిళ్లు, తాగునీటి సౌకర్యాల కోసం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ పండుగ భద్రయ్య మాట్లాడుతూ ఈనెల 17న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా దాతలు, భక్తులు, కమిటీ వారి సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర తదితరులు రానున్నారి, రాములోరి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, పొన్నం మధు, తాటికొండ సంపత్, మావురపు రవి పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి ముమ్మర ఏర్పాట్లు

బచ్చన్నపేట: సీతారాముల కల్యాణానికి మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలు, కూడళ్ల వద్ద సోమవారం నుంచి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఒక వర్గం వారు సీతమ్మను పెళ్లి కూతురు చేయగా, మరో వర్గం రాముడిని పెళ్లి కుమారుడిని చేసి ఇద్దరిని ఓ ఆలయంలో ఉంచి ఎదుర్కోళ్లు జరిపి డప్పుచప్పుళ్లతో సీతారాముల ప్రతిమలను మండపానికి తీసుకొచ్చి కల్యాణం చేపట్టనున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

ప్రత్యేక పూజలు



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

జనగామ: పట్టణంలోని 27వ వార్డు పాతబీటు బజార్ పందిరి వద్ద శ్రీరామ నవమి ఉత్సవాలను పురస్కరించుకుని మండపంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సోమ హనుమంతరావు, ఐత శ్రీకాంత్, బచ్చు అశోక్, నందు బజాజ్, బుస్సా పాండు, గోవిందు లోహియా, కందుకూరు శ్రీనివాస్, హరిప్ర సాద్, లోహియా, సత్తు, శివరామకృష్ణ, ఎర్రం ప్రసాద్, కాసం సురేష్, మారం ప్రవీణ్, గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల్లోని మొక్కలను రక్షించాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

బచ్చన్నపేట: నర్సరీల్లోని మొక్కలను రక్షించాలని, అలాగే రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి చుట్టూ ముళ్ల కంచెను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీఓ పర్యటించి వన నర్సరీలను, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి వారు ఈజీఎస్ పనులు చేయడానికి జీపీల్లో పనిరోజులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

289వ రోజుకు చేరిన అల్పాహార వితరణ



అన్నదాన వితరణలో పాల్గొన్న జైన రమేశ్‌-సంధ్యారాణి తదితరులు

జనగామ రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ కోఆర్డినేటర్ జైన రమేశ్‌- సంధ్య రాణి వివాహం సందర్భంగా క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో పట్టణంలోని చంపక్‌హిల్స్‌లోని ఎంసీహెచ్‌లో ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉచిత నిత్య అల్పాహార కార్యక్రమం ప్రారంభించి సోమవారం నాటికి 289వ రోజుకు చేరుకుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ జిల్లా అధ్యక్షుడు కన్నా పర్శరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు తమకు తోచిన సాయం పేదలకు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాచర్ల భిక్షపతి, రాజశేఖర్‌రెడ్డి, విజయ్, ప్రమోద్‌కుమార్, గోపయ్య, చంద్రశేఖర్, ప్రభాకర్‌రావు, రవీందర్, మధుసూదన్, శ్రీనివాస్‌రావు, శివరాకృష్ణ, రవి, కృష్ణ జీవన్ పాల్గొన్నారు.

వైభవంగా నవగ్రహ ప్రతిష్ఠాపన



కొడకండ్ల: నవగ్రహాల ప్రతిష్ఠాపనలో భక్తులు



దేవతామూర్తులకు పూజ చేస్తున్న అర్చకుడు



పొక్లెయినర్‌తో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

కొడకండ్ల: మండలంలోని ఏడునూతుల గ్రామంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నవగ్రహాల ప్రతిష్ఠాపన సోమవారం వైభవంగా నిర్వహించారు. పంచాంగకర్త, వేదపండితుడు పాలకుర్తి సుధాకర్‌గౌతంశర్మ ఆధ్వర్యంలో దాత నెల్లుట్ల కరుణ–సుధాకర్‌రావు నిర్మాణం చేపట్టిన మండపంలో వేదమంత్రోచ్చారణలతో నవగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి తోమాల శ్రీనివాసస్వామి, కార్య నిర్వాహకుడు పాము లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామవరంలో దేవతామూర్తులు, ధ్వజస్తంభ..

మండలంలోని రామవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీతాలక్ష్మణ హనుమత్సమేత రామచంద్రస్వామి ప్రతిష్ఠాపనోత్సవం సోమవారం ముగిసింది. శ్రీమాన్ సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి ఆధ్వర్యంలో చివరి రోజు కార్యక్రమంలో భాగంగా నిత్యవిధులు, చతుస్థానార్చన, వేదేతిహాసపురాణ ప్రబంధ పారాయణాదులు, ప్రాణ ప్రతిష్ఠ హవనములు, పూర్ణాహూతి హోమం, యంత్ర ప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలను నిర్వహించారు. అనంతరం గోష్ఠి శాంతి కల్యాణం, ఋత్విక్ సమ్మానం, మహాదాశీర్వచనంతో ఉత్సవాలను ముగించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు లక్ష్మణాచార్యులు, రఘు, ఎంపీటీసీ చెంచు మణెమ్మ, సొసైటీ వైస్ చైర్మన్ సోమరాములు, గ్రామపెద్దలు సిందె రామోజీ, రాజిరెడ్డి, సంపత్‌రావు, శేఖర్, లక్ష్మణ్‌జీతో పాటు గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్‌గఢ్: హాజరైన నాయకులు, కార్యకర్తలు



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్: కులాల మధ్య చిచ్చు పెడుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు మండలాల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం ఘన్‌పూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో, అలాగే జఫర్‌గఢ్‌లో మండల కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. గత పదేళ్లలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఒరగబెట్టిందేమి లేదని, బీజేపీ పాలనలో దళితులు, మైనార్టీలు, ముస్లింలు, బీసీలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయని, రాజ్యాంగం మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా ఐక్యంగా కష్టపడి పనిచేసి కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

బీఆర్‌ఎస్, బీజేపీకి డిపాజిట్లు రావు

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీకి డిపాజిట్లు కూడా రావని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. బీఆర్‌ఎస్‌కు అభ్యర్థులు లేక డమ్మీ క్యాండిడేట్‌ను పెట్టిందని, కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్, బీజేపీ ఆనవాళ్లు లేకుండా చేయాలన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గం ఇరవై ఏళ్ళు అభివృద్ధిలో వెనుకబడిందని, ఇకపై కడియం శ్రీహరి, సింగపురం ఇందిర నాయకత్వంలో నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి ఖాయమన్నారు. వరంగల్ ఎంపీ స్థానంలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె పార్టీ శ్రేణులను కోరారు. ఆయా సమావేశాల్లో పార్టీ ఘన్‌పూర్, జఫర్‌గఢ్ మండలాల జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నూకల ఐలయ్య, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు వెంకట్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, నాయకులు బెలిదె వెంకన్న, చేపూరి వినోద్, బొమ్మిశెట్టి సరితబాలరాజు, జగన్‌మోహన్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, శ్రీధర్‌రావు, దిలీప్‌రెడ్డి, లింగాజీ, వెంకటేశ్వర్‌రెడ్డి, తోట వెంకన్న, చింత ఎల్లయ్య, కొలిపాక సతీష్, చింత ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, శ్రీనివాస్, అన్నెబోయిన భిక్షపతి, మంచాల ఎలయ్య, కట్టా మనోజ్‌రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, తీగల కర్ణాకర్‌రావు, బానోత్ రాజేష్‌నాయక్, ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్‌తోపాటు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నిర్వాహకుల బైండోవర్

దేవరుప్పుల: ధర్మాపురానికి చెందిన నలుగురు, మాదాపురానికి చెందిన ఒక బెల్ట్‌షాపు నిర్వాహకులను పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో తహసీల్దార్ హుస్సేన్ ఎదుట సోమవారం ముందస్తు బైండోవర్ చేసినట్టు ఎక్సైజ్ పాలకుర్తి సీఐ సంతోష్‌రెడ్డి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపుల నిర్వాహకులు వ్యవహరిస్తే చట్టపరంగా కేసులు తప్పవని హెచ్చరించారు.

ఇసుక ట్రాలీ ఆటోల సీజ్

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల వాగులో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాలీ ఆటోలను సీజ్ చేసినట్టు ఎస్సై చింతల్ రాజు తెలిపారు. మండలంలోని వాగుల్లో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని హెచ్చరించారు.

ఎన్నికల నిబంధనలు విస్మరిస్తే చర్యలు



కారును తనిఖీ చేస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

దేవరుప్పుల : పార్లమెంట్ ఎన్నికల నిబంధనలు విస్మరిస్తే చర్యలు అనివార్యమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రంలో జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో వాహనాలను ఆకస్మికంగా ఆయన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. రహదారిలో వెళ్లే వాహనాలను తనిఖీ చేయడమేగాక సరైన ధ్రువ పత్రాలు లేని ట్రాక్టర్, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్.చెన్నకేశవులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



స్టేషన్‌ఘన్‌పూర్: అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది



పాలకుర్తిటౌన్: వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాద నివారణపై వివరిస్తున్న శ్రీరాములు

స్టేషన్‌ఘన్‌పూర్: అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్‌మన్ సందీప్‌రెడ్డి అన్నారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు తెలంగాణ విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో రైల్వే సిబ్బందికి, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. డెమో ద్వారా, కరపత్రాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సందీప్‌రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో రైల్వేస్టేషన్ మేనేజర్ వీరకుమార్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: జాతీయ అగ్నిమాపక భద్రతా వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రి, షాపింగ్ కాంప్లెక్స్‌లో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ సిస్టంపై పాలకుర్తి అగ్నిమాపక కేంద్ర అధికారి సిహెచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదల నివారణపై అవగహన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది జి.శ్యామ్ సుందర్, కిరణ్‌కుమార్, అశోక్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బాలస్వామి

బచ్చన్నపేట: ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అన్నదాతలు తక్కువ ధరకు దళారులకు విక్రయించి మోసపోవద్దని పీఏసీఎస్ సీఈఓ కాశ బాలస్వామి అన్నారు. మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయిస్తే వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో రైతులు, పలువురు పాల్గొన్నారు.

టాటా ఏస్ బోల్తా.. కూలీలకు తీవ్ర గాయాలు



బోల్తాపడిన టాటా ఏస్ వాహనం



గాయపడిన అజయ్



చికిత్స పొందుతున్న కొమురవ్వ

తరిగొప్పుల: ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి టాటా ఎస్ వాహనం బోల్తాపడిన ఘటనలో పలువురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. సిద్దిపేట జిల్లా కోహెడ క్రాస్ రోడ్డు సమీపంలో సోమవారం టాటాఏస్ వాహనం బోల్తా పడగా మండలంలోని బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన రోజువారి కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన 37 మంది రోజు వారి కూలీలు కోహెడ మండలంలోని తంగెళ్లపల్లి శివారులో మామిడి తోటలో కాయ లు కోయడానికి టాటా ఏస్ గూడ్స్ వాహనంలో వెళ్తున్నారు. ఈ క్రమంలో కోహెడ్ క్రాస్ రోడ్ దాటాక వీరు ప్రయాణిస్తున్న వాహనం ముందు వెళ్తున్న టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. కాగా, ఈ ప్రమాదంలో ఆసరి రాజవ్వ, ఎనుగుల లత, మర్రి స్వరూప, మ్యాకల లత, ఆసరి ధనుంజయ్, మ్యాకల శేఖర్, పల్లి కొమురవ్వ, సుంకరి తులసి, ఇరుమల్ల అజయ్, దోకి స్వరూప, ఎనుగుల రాములు, మర్రి సాయి, ఆసరి రజనీకాంత్, పిల్లి పోచవ్వ, గుంటి స్వాతి, దోకి అరుణ,దోకి దీపక్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. అందులో కొందరికి తుంటి, కాళ్లు, చేతులు విరిగాయి. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న క్షతగాత్రుల కుటుంబసభ్యులు హుటాహుటీన ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి పూజలు

రఘునాథపల్లి: మండల కేంద్రంలోని మహదేవస్వామి ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామికి సోమవారం హనుమాన్ మాలధారులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. మాలధారణ చేసిన వారు ఆంజనేయ స్వామి స్మరణలతో ఆలయం హోరెత్తింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, సకాలంలో వర్షాలు కురువాలని, గ్రామం శాంతి సౌభాగ్యాలతో, పాడి పంటలతో తులతూగాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికులు కొలుపుల నాగరాజు, కిషోర్.. హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, సీనియర్ జర్నలిస్టులు కొలుపుల రవి, చింతకింది కృష్ణమూర్తి, హనుమాన్ మాలదారులు ఉన్నారు.

అభినందనీయం

చిల్పూరు: మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధికి దాతలు విరాళం అందజేయడం అభినందనీయమని ఆలయ కమిటీ ప్రతినిధులు పుట్ట రాజు, గాలి రాజులు అన్నారు. ఈనెల 22వ తేదీన నిర్వహించే పెద్దమ్మతల్లి ఆలయ ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పింగిళి యోగానందరెడ్డి సోమవారం రూ. 10 వేలు , కాంగ్రెస్ పార్టీ చిల్పూరు మండల ఇన్‌చార్జ్ తీగల మహేందర్ రూ. 10 వేలు అందజేశారని అన్నారు. కార్యక్రమంలో మారబోయిన రాజు, కొంరయ్య, పులి సంపత్, చొక్కం కుమార్, బూస ప్రభాకర్, ఉప్పరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి: బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసిన పలువురు నాయకులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో బీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నరేందర్, జనసేన ఉపాధ్యక్షుడు రెడ్యా నాయక్, పాలకుర్తి సెక్రటరీ యాకయ్య ఆధ్వర్యంలో 100 మంది కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీహరి సమక్షంలో..



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన చిల్పూరు ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మామిడాల లింగారెడ్డి, పోరెడ్డి లక్ష్మి, పోరెడ్డి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.